# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 28 నవంబరు, 2025 | పేజీలు :08


## అనుమానస్పద స్థితిలో బాలిక మృతి



**ప్రజాపక్షం/దండేపల్లి:** దండేపల్లి మండలం నంబాల గ్రామంలో అదృశ్యమైన బాలిక కథ విషాదాంతమైంది. సోమవారం రాత్రి ఇంటి వద్ద ఆడుకుంటూ కనిపించకుండా పోయిన శనిగారపు మహాన్విత (7) గురువారం గ్రామ సమీపంలోని ఓ వ్యవసాయ బావిలో విగతజీవిగా లభించింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం ఓ వ్యవసాయ బావిలో యజమాని పైపు తీస్తుండగా బాలిక మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఎసిపి భాస్కర్ డాగ్ స్క్వాడ్ను రప్పించి తనిఖీలు చేపట్టగా అది మృతి చెందిన బాలిక ఇంటి వద్దకు వెళ్లి ఆగింది. అనంతరం మృతదేహాన్ని బావి నుంచి బయటకు తీసి పంచనామా నిర్వహించారు. చిన్నారిపై ఏదైనా అఘాయిత్యం చేసి బావిలో పడేశారా అని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఘటనా స్థలాన్ని మంచిర్యాల ఎసిపి ప్రకాష్, లక్సెట్టిపేట సిఐ రమణమూర్తి, దండేపల్లి ఎస్ఐ తహాసీనోద్దిన్ పరిశీలించారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/ఖానాపూర్:** గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ మొత్తం సాఫీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు.హెల్ప్ డెస్క్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని అన్నారు.నామిషన్ల దాకలుకు అవసరమయ్యే పత్రాలు,వివరాలను వారికి వివరించాలని చెప్పారు.రిటర్నింగ్ అధికారులతో మాట్లాడుతూ,నామినేషన్ల స్వకరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.మొదటి విడత నామినేషన్ల స్వీకరణ నేటి నుంచి ఈ నెల 29వ తేదీ వరకు ఉంటుందని పేర్కొన్నారు.ప్రతి రోజు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించాలని వివరించారు.అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని తెలిపారు.నామినేషన్ల స్వీకరణకు సంబంధించి నిర్దేశించిన రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు.నామినేషన్ల ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పటిష్ట పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు.ఈ తనిఖీలో తహసిల్దార్ సుజాత,ఎంపీడీవో రమాకాంత్,ఎంపీఓ రత్నాకర్,ఎన్నికల అధికారులు,ఇతర అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి




### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** జిల్లాలోని మహిళలు ప్రభుత్వం అందించే సహకారాలను అందుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఔత్సాహిక మహిళ పారిశ్రామికవేత్తల అవగాహన సమావేశంలో హాజరైన మహిళలకు పిలుపునిచ్చారు. మహిళల పారిశ్రామిక అభివృద్ధి పై వీ హబ్ మరియు సర్ఫ్ సంస్థ సంయుక్తంగా జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు, మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు వ్యాపార రంగంలో ఎదిగి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని కలెక్టర్ సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, వీలైనంత మేరకు వివిధ రంగాలలో మహిళలకు అవకాశం కల్పించేందుకు బాటలు వేస్తుందని అన్నారు. వీ హబ్ ద్వారా కాలేజీల్లో చదువుతున్న బాలికలకు విద్య తర్వాత ఉపాధి అవకాశాలు పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మహిళలు ఉద్యోగాలపై మాత్రమే కాకుండా నూతనంగా వ్యాపారాలు ప్రారంభించేందుకు అవసరమైన అవగాహన కల్పించామని అన్నారు.వీ హబ్ ద్వారా అందించే అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వీ హబ్ రీజినల్ సెంటర్ త్వరలో పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనిలో జిల్లాలోని మహిళలందరూ రిజిస్టర్ అయి నూతన కోర్సులు నేర్చుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లాలోని మదర్ థెరిస్సా ,ట్రినిటీ, మరియు జెఎన్టియు మంథని కళాశాలకు, సంబంధించిన విద్యార్థిని,విద్యార్థుల లతోపాటు స్వశక్తి సంఘాల మహిళలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలి: కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మూడు విడతల్లో జరగనున్న పోలింగ్‌లో ప్రతి ఓటరు పాలు పంచుకుని స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలో 31 మండలాల పరిధిలో 545 గ్రామపంచాయతీలు, 5022 వార్డు స్థానాలకు మూడు దశలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్‌తో కలిసి కలెక్టర్ గ్రామపంచాయతీ ఎన్నికల కోసం చేపట్టిన ఏర్పాట్లపై వివరాలు వెల్లడించారు.ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 396778 మంది పురుష ఓటర్లు, 454621 మంది మహిళా ఓటర్లు ఇతర కేటగిరిలో మొత్తం 851417 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు వేయాలని ప్రజాస్వామ్య ప్రాధాన్యతను చాటి చెప్పాలని సూచించారు. ఎలాంటి ఉల్లంఘటనలకు తావు లేకుండా ఎన్నికల నియమావళి పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. కాగా ఏకగ్రీవ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం నుండి మార్గదర్శకాలు రావల్సి ఉందని, అయితే ఎవరు కూడా ఏకగ్రీవాల కోసం బలవంతపు విధానాలను అవలంభించరాదని కలెక్టర్ సూచించారు. అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా అన్ని వర్గాల వారు జిల్లా యంత్రాంగానికి సహకారమందించాలని కలెక్టర్ కోరారు. విలేకరుల సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.



# 29,30, డిసెంబర్1 తేదీలలో జిల్లాస్థాయిలో బాల వైజ్ఞానిక ప్రదర్శన

**ప్రజాపక్షం/కరీంనగర్:** అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో ఈ నెల 29, 30, డిసెంబర్ 1వ తేదీలలో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాధికారి శ్రీరాం మొండయ్య, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్‌రెడ్డి , జిల్లా సైన్స్ అధికారి జయపాల్‌రెడ్డి, ఇతర అధికారులతో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ. టెక్నో పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన సన్నాక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కరీంనగర్ జిల్లా సృజనాత్మకతకు మారుపేరని, విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టేంటువంటి గొప్ప జిల్లా అని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా నుంచి జపాన్ వెళ్లడానికి ఎంపిక అవుతున్నారని హర్షం వ్యక్తం చేస్తూ ఈ యేదాది కలెక్టర్ పమేలా సత్పతి మార్గదర్శకమాల జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 202526 సంవత్సరానికి, జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్స్ ప్రదర్శన్ 202425 సంవత్సరానికి ఘనంగా నిర్వహించడానికి అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలను వేదికగా ఎంపిక చేసామని తెలిపారు. కలెక్టర్ పమేలా సత్పతి హాజరవతున్నారని, ప్రదర్శనను విజయవంతం చేయాలని ఆహ్వానించారు.



## బాల్య వివాహాలను నిర్మూలిద్దాం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని కుక్కలగూడూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూలన, లింగ వివక్షత, బాలల హక్కులు, ఉన్నత విద్య, పొక్సో చట్టం, సఖి సేవలు, టోల్ ఫ్రీ నంబర్ల గురించి గురువారం అవగాహన కల్పించారు. విద్యార్థినిలు చదువుకోవడంతోపాటు క్రమశిక్షణ, లక్ష్యసాధన, ఉత్తమ భవిష్యత్తును ఏర్పరచుకోవడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త డాక్టర్ దయా అరుణ అన్నారు. విద్యార్థినిలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమతి, అంగన్వాడీ పర్యవేక్షకురాలు సువర్ణ, షీటీం కానిస్టేబుల్ సురేష్, అంగన్వాడీ లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎంకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు

**ప్రజాపక్షం/గోదావరిఖని:** రామగుండంలో నూతనంగా 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ గురువారం రాత్రి హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ తెలిపారు. పవర్ ప్లాంటు విస్తరణ చేపట్టలనే 70 సంవత్సరాల ఈ ప్రాంతవాసుల కలను నెరవేర్చడం పట్ల రామగుండం ప్రజలు మీకు ఎళ్లవేళల రుణపడి ఉంటారని సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపినట్లు మక్కన్‌సింగ్ చెప్పారు. విద్యుత్తు ప్లాంటు ఏర్పాటుతో రామగుండం ప్రాంతానికి పూర్వ వైభవం వస్తుందని, నిరుద్యోగులు, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొంటూ నియోజకవర్గం అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని సీఎంను కోరినట్లు మక్కన్‌సింగ్ తెలిపారు.

## గ్రామాల్లో ఊపందుకున్న రాజకీయాలు

**ప్రజాపక్షం/వేములవాడ :** మొదటి విడత నామినేషన్ల పర్వంకావడంతో గ్రామాల్లో రాజకీయాలు ఊపందుకున్నాయి, గ్రామ క్రీడలలో అభ్యర్థులు కుల సంఘాల నాయకులతో మంతనాలు జరుపుతూ గెలుపుకు సహకరించాలని కోరుతున్నవైనం. మరికొన్ని గ్రామాల్లో ఏకగ్రీవం చేయాలని అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ వాటికి చెందిన నాయకులు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ తాము మద్దతు తెలుపుతున్న వ్యక్తికి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీలకు పారమిత విద్యార్థుల ఎంపిక



ప్రజాపక్షం/కరీంనగర్: తెలంగాణ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లాలో మొయినాబాద్‌లో ఈనెల 28,29 తేదీలలో జరగనున్న రాష్ట్రస్థాయి బాలబాలికల టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఈ పోటీలలో అండర్ 13(బాలుర) విభాగంలో 6వ తరగతికి చెందిన సిహెచ్ అన్విక్ష్, అండర్15 బాలికల విభాగంలో 7 వ తరగతికి చెందిన వై.క్రీనా, అండర్ 15 బాలుర విభాగంలో 9వ తరగతికి చెందిన బి.సుక్రీత్, యం, రిశబ్, అండర్ 17 బాలుర విభాగంలో 10వ తరగతికి చెందిన పి.శశిధృవ్ ఎంపికైనట్లు తెలిపారు. అదేవిధంగా ఇటీవల కరీంగర్‌లో నిర్వహించిన బాలబాలికల ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, కో ఆర్డినేటర్లు అభినందించారు.

## ఓడేదు మానేరుపై నిర్మించిన బ్రిడ్జి గాలివానకే కొట్టుకుపోయింది

**ప్రజాపక్షం/ముత్తారం :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న మానేరు పై నాణ్యత లేకుండా నిర్మించిన చెక్ డ్యామ్ లు కూలిపోవడం పై మాజీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు రావే బాధ్యత వహించాలని గురువారం మంథనిలో నిర్వహించిన మీడియా సమావేశంలో టిపిసిసి ఎన్నికల కమీషన్ కో ఆర్డినేషన్ కమీటి సభ్యుడుశశిభూషణ్ కాచే అన్నారు. మానేరు పై దాదాపు రూ. 300 వందలు కోట్లతో నిర్మించిన చెక్ డ్యామ్ లు, ఓడేదు మానేరు పై నిర్మించిన బ్రిడ్జి గాలివానకే కొట్టుకుపోయింది నిజం కాదా అని బీఆర్ఎస్ నాయకులను కాచే ప్రశ్నించారు. మీ ప్రభుత్వంలో మీరే నీటి పారుదల శాఖ మంత్రి గా ఉండి నిర్మించిన కాళేశ్వరం బ్యారేజీ, చెక్ డ్యామ్ లు, బ్రిడ్జిలు నాసిరకం తో నిర్మించి, పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని హరీష్ రావు ను విమర్శించారు. అవినీతి కి పాల్పడి నాసిరకంతో నిర్మించిన చెక్ డ్యామ్ లపై విజిలెన్స్ అధికారులకు అలాగే రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు శంకర్,మంథని సురేష్, పర్వవేని మోహన్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



## మత్స్య సొసైటీకి పది లక్షలు ఆర్థిక సాయం అందించాలి



**ప్రజాపక్షం/చొప్పదండి:** మత్స్య పరిశ్ర అభివృద్ధి, సంక్షేమానికి వచ్చే బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలని, ప్రతి మత్స్య సొసైటీకి రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలని మత్స్య పరిశ్రమ అభివృద్ధి సంఘం డిమాండ్ చేసింది. కరీంనగర్‌లోని సిఐటియు రాష్ట్ర కార్యాలయంలో సంఘం నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కమిటీ సభ్యులతో రాష్ట్ర గోరింకల నరసింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిఎంకేఎంకెవెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి కరీంనగర్‌లో విజయవంతంగా మత్స్యకార్మిక సంఘం నాలుగో మహాసభలు జరిగాయని, 22 తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుందని తెలిపారు.

19 మంది ఆఫీస్ బేరర్స్, 51 మంది రాష్ట్ర కమిటీ సభ్యులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో సుమారు 5500 ప్రాథమిక మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల సభ్యులలో 5 లక్షల 60 వేల మంది మత్స్య సహకార సంఘాల సభ్యులు ఉన్నారని తెలిపారు. తెలంగాణలో భూముల రేట్లు విపరీతంగా పెరిగిపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా భూదందాలు రియల్ ఎస్టేట్ మాఫియా పెద్ద ఎత్తున చెరువులు కుంటలు జల వనరులు నదీపరివాహక ప్రాంతాల భూములను కబ్జాలు చేస్తున్నారని వాపోయారు. మత్స్యసంపద మొత్తం అంతరించిపోతోందన్నారు. జలవనరులను, కబ్జాలను కాలుష్యం నుంచి కాపాడి మత్స్య వృత్తిని కాపాడాలని కోరారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోరింకల నరసింహ, ఉపాధ్యక్షులు పగడాల నాగేశ్వర్‌రావు, దీటి శ్రీనివాస్‌రావు, గాండ్ల అమరావతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి గొడుగు వెంకట్, భక్కి బాలమణి, చంద్రి పుష్ప, సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిట్టల వెంకటేష్, జానగరి గణేష్, కోశాధికారి పప్పు సదానంద, నగర అధ్యక్ష కార్యదర్శులు మర్రి శశికళ, నాగుల అరుణ, తదితరులున్నారు.

## శ్రీదత్తసాయి జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం రైల్వేస్టేషన్ సమీప గుట్టపై వచ్చేనెల 4న నిర్వహించనున్న శ్రీదత్తసాయి జయంతి ఉత్సవాల కరపత్రాలను గురువారం సాయి మందిర అవరణలో ఆవిష్కరించారు. షిరిడిలో జరిగే విధంగా ప్రతిఏటా రామగుండంలోని సాయి మందిరంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు మందిర కమిటి చైర్మన్, తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్ తెలిపారు. ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. 108 మంది దంపతులచే మహాక్షీరాభిషేకం, పూలాభిషేకం, పుణ్య విశేష పూజలు, అన్నదానం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందిర పూజారి రాంపెల్లి శ్రీనివాసశర్మ, భక్తులు కె.తిరుపతి, మధు, సిరికొండ కోటి, మెరుగు ప్రసాద్, చందు, బి.రజిని, వెంకటమ్మ, సరస్వతి, పద్మ, లక్ష్మి , సరోజనలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు 'యూనివర్సల్' విద్యార్థులు ఎంపిక

**ప్రజాపక్షం/గోదావరిఖని :** హైదరాబాద్‌లో ఫైర్ఫాక్స్ స్పోర్ట్స్, రిసార్ట్స్ మొయినాబాద్ ఆధ్వర్యంలో ఈనెల 28, 29, 30వ తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీలకు పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్‌దాస్‌నగర్‌లోని యూనివర్సల్ ఐఐటి, నీట్ ఫౌండేషన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ 13 బాలికల విభాగంలో విద్యార్థిని జోయాశ్రీ, అండర్ 15 బాలికల విభాగంలో విద్యార్థిని ఒ.కార్తీక, అండర్ 15 బాలుర విభాగంలో విద్యార్థి కె.నిఖిలేశ్వర్‌లు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్, వ్యాయామ ఉపాధ్యాయుడు కల్వల సంతోష్‌లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 15న సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచడంతో విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## ఆశ్రమ పిల్లలకు నూతన వస్త్రాల అందజేత

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం పట్టణంలోని తబితా ఆశ్రమ పిల్లలకు నూతన వస్త్రాలను అందజేసినట్లు గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో, సిమ్స్ మెడికల్ కళాశాల అసిస్టెంటు ప్రొఫెసర్ డాక్టర్ రాజు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రాజుశివాని దంపతులకు కుమారుడు పుట్టిన సందర్భంగా ఆశ్రమ పిల్లలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటి అధ్యక్షులు మద్దెల దినేష్, ఆశ్రమ నిర్వాహకుడు బి.వీరేందర్ నాయక్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేష్‌కుమార్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, స్థానిక పాత్రికేయుడు శివప్రసాద్, ఆసుపత్రి సహాయకుడు మల్లేష్‌లు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిపై అవగాహన

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళిపై పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల తహసీల్ కార్యాలయంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తల గురించి తహసీల్దారు తూము రవీందర్ పటేల్ రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్‌శాఖ ఉద్యోగులకు వివరించారు. సమీక్ష సమావేశంలో వివిధ శాఖలకు ఎంసిసి నియమావళి అమల్లో ఉన్నందున చేపట్టాల్సిన కార్యక్రమాలు గురించి సూచనలు చేశారు. ఉద్యోగుల ప్రవర్తన, క్రమశిక్షణ, మీటింగ్ ర్యాలీలు, ముందస్తు అనుమతి, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రార్థన ప్రదేశాలు వంటి వాటిని వ్యక్తిగత ప్రయోజనాలకు వాడకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో అలేఖ్య పటేల్, నాయబ్ తహసీల్దారు మల్యాల తిరుపతి, ఎంపీవో వేణుమాధవ్,శ్రీమాన్, రమేష్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

# పంటల సాగు ఎన్నికల సంస్థలపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట సర్వారం,మైదంబండ పంటలతోపాటు ఎన్నికల అంశంపై రామగిరి మండలంలోని వాణి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు గురువారం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు.విద్యార్థులు క్షేత్రస్థాయిలో పంటల నిర్వహణ గురించి పరిశీలన చేశారు.మొదట వరిసాగు నాట్ల విధానం,వరిసాగులో ఉపయోగించే పద్ధతులు,ఎరువుల వినియోగం వంటి వాటి గురించి విద్యార్థులు ఆసక్తిగా రైతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రైతులు పండించిన పంట మిల్లింగ్ ఏవిధంగా జరుగుతుందో అవగాహన చేసుకోవడం కోసం మచ్చుపేట రైస్ మిల్లును సందర్శించి మిల్లింగ్ ప్రక్రియను తిలకించారు.అలాగే వరితో పాటు రైతులు సాగు చేసే ఇతర పంటలైన పసుపు మొదలైన వాణిజ్య పంటల సాగును కూడా వీక్షించారు.ఈ సందర్భంగా ఆహార,వాణిజ్య పంటల మధ్య భేదాలను ఉపాధ్యాయులు వారికి వివరించారు.ఎన్నికల నిర్వహణ తోపాటు పంటల గురించి పుస్తకంలో చదవడం కన్నా క్షేత్రస్థాయికి వచ్చి తెలుసుకోవడం చాలా బాగుందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు.ప్రతి విద్యార్థి క్షేత్రస్థాయిలో పంటల సాగు,



ఎన్నికల గురించి తెలుసుకోవడం ద్వారా మంచి అవగాహన వస్తుందని,అలాగే రైతుల శ్రమ ఏమిటో అర్థం అవుతుందని వారు పేర్కొన్నారు.

## దాసరి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన యువకులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి మండలంలోని కాపులపల్లి గ్రామానికి చెందిన ఇతర పార్టీ యువ నాయకులు సంపత్, ప్రవీణ్, రవి ఈరోజు మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి, బిఆర్ఎస్ పార్టీలోకి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా *దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి నాయకుడుకార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తుందనీ ప్రజలకు సేవ చేయడానికి, గ్రామం అభివృద్ధి దిశగా నడిపించడానికి బిఆర్ఎస్‌పార్టీనే సరైన వేదిక అని పేర్కొన్నారు.

## భూగర్భ గనుల జి.యం పర్యటన

**ప్రజాపక్షం/రామగిరి :** అడ్రియాల లాంగ్ వాల్ గనిని కార్పోరేట్ భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ రఘు రాంరెడ్డి గురువారం సందర్శించారు. వారికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రత తో సాధించడానికి తీసుకొంటున్న చర్యలను వివరించారు. అనంతరం లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనుల పై చర్చించారు. అనంతరం 3వ సీమ్ పంచ్ ఎంట్రీ లో రోడ్ హెడర్, బెల్టు, యంత్రాల అవసరాల పనులను పరిశీలించారు. వారు మట్లాడుతూ ప్రణాళిక ప్రకారం లాంగ్వాల్ సాల్వేజింగ్ పనులు త్వరగా పూర్తిచేసి, లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చిన్న నీటి వనరుల గణనపై శిక్షణ

ప్రజా పక్షం/మల్యాల : జగిత్యాల జిల్లా మల్యాల రైతు వేదికలో గురువారం ఏ ఈవోలు,ఉపాధి హామీ క్షేత్ర సహా యకులకు 7 వ విడత సూక్ష్మ నీటి పారుదల వనరులు,2 వ జలాశయల గణన పై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం శిక్షణ పొందిన ఎన్యుమారేటర్లు మల్యాల మండల గ్రామాల్లో వాగులు, వంకలు ,చెరువులు ,కుంటలు ,బోర్లు క్షేత్ర స్థాయిలో సందర్శించి మొబైల్ యందు ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా డిజిటల్ పద్ధతి లో గణన చేసి నీటి వనరుల వివరాలను నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళికాధికారి సత్యం, ఛార్జ్ ఆఫీసర్ & తహసీల్దార్ వసంత, ఎంపిడివో స్వాతి , రామకృష్ణ, రాజేశం ,దివ్య ,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికల పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జడ్పీ సీఈఓ నరేందర్ తెలిపారు.గురువారం జడ్పీ సీఈఓ నరేందర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా పరిధిలో 263 గ్రామ పంచాయతీ సర్పంచ్, 263 ఉప సర్పంచ్, 2432 వార్డు సభ్యుల ఎన్నిక 3 విడతల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడత డిసెంబర్ 11న 99 గ్రామాలు, 896 వార్డులకు , రెండవ విడత డిసెంబర్ 14న 73 గ్రామాలు, 684 వార్డులకు ,మూడవ విడత డిసెంబర్ 17న 91 గ్రామాలు, 852 వార్డులకు ఎన్నికల జరుగుతాయని అన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్, కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని, ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల తర్వాత అక్కడే కౌంటింగ్ నిర్వహిస్తామని, కౌంటింగ్ ముగిసిన తర్వాత అదే రోజు వార్డు మెంబర్ల ద్వారా ఉప సర్పంచ్ ఎన్నికలు జరుగుతుందని తెలిపారు.మొదటి విడత పంచాయతీలకు నవంబర్ 27న , రెండో విడత పంచాయతీలకు నవంబర్ 30న, మూడో విడత పంచాయతీలకు డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ ఖరారు చేసామని అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కోసం 3 ఎస్టి (మహిళలు1 ,జనరల్ 2) ,54 ఎస్సీ (మహిళలు 24 ,జనరల్ 30) , 69 బీసి (మహిళలు30 , జనరల్ 39 ,134 ఓపెన్ క్యాటగిరి (మహిళలు65 , జనరల్ 69 రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 4లక్షల 4 వేల 181 మంది ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారని, 274 పోలింగ్ లొకేషన్ లలో 2432 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పోలింగ్ అధికారులు,ఇతర పోలింగ్ అధికారులు కలిపి 3804 సిబ్బందిని నియమించామని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు టిఎన్జీఓ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ

**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్:** పెద్దపల్లిలోని స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో పెద్దపల్లి టిఎన్జీఓ సంఘం అధ్యక్షుడు మరియు ఉద్యోగ సంఘాల జే ఏ సీ చైర్మన్ బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములందరికీ గురువారం రోజున అన్న సంతర్పణ (భిక్ష) కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టీఎన్జీఓ నాయకులు పాల్గొని అయ్యప్ప స్వాములందరికీ భక్తి శ్రద్ధలతో వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలా టిఎన్జీఓ తరపున ఒక రోజు అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములందరికీ అన్న సంతర్పణ చేయడం సంఘానికి సంప్రదాయంగా మారిందని, ఈ కార్యక్రమంతో ఆ అయ్యప్ప స్వామి కటాక్ష అనుగ్రహంతో పాటు , స్వాములందరి ఆశీస్సులు సంఘంపై సంవత్సర కాలం పాటు ఉండి పెద్దపల్లి జిల్లా ఉద్యోగులకు రక్షగా



ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీ ఏ ఓ ప్రభాకర్ , టీఎన్జీఓ కార్యదర్శి శ్రీపస్క సత్యనారాయణ, ట్రెజరర్ ఆడెపు శ్రీనివాస్, సహాధ్యక్షులు శ్రీధర్, కొమురయ్య, టీఎన్జీఓ పట్టణ అధ్యక్షులు సందీప్ రెడ్డి, రామగుండం అధ్యక్షులు జగన్, మహిళా విభాగం అధ్యాకురాలు అనిత, సౌమ్య, శివ, శ్రీనివాస్, ప్రేమ్, సంతోష్, నిఖిల్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రాజి రెడ్డి,రాజాప్రసాద్ లు పాల్గొన్నారు.

## జాతిని జాగృతం చేసిన గీతం వందేమాతరం

**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్:** భారత జాతిని జాగృతిని చేసిన గీతం వందేమాతరం అని బిజెపి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డిలు అన్నారు. గురువారం రోజున దాడి సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వందే మాతరం పాడి 150 సంవత్సరాలు వేడుకలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జండా చౌరస్తాలో స్కూల్ మరియు కళాశాల150 విద్యార్థులతో గీతాన్ని పాడించడం జ్గరిగింది. ఈ స్గందర్భంగా నాయకులు మాట్లాడుతూ వందేమాతరం గీతాన్ని 1875లో శ్రీ బంకించంద్ర ఛటర్జీ రచించ్గారు. వందేమాతరం అంటే మాతృభూమికి వందనాలు. సంస్కృతి, ఆధ్యాత్మికత, దేశభక్తి అనే మూడు విలువలను ఒకే రాగంలో మేళవించిన చరిత్రాత్మక గేయం.1896లో కోల్ కతాలో రవీంద్రనాథ్ ఠాగూర్ తొలిసారి వందేమాతరం పఠించారు.1905లో బెంగాల్ విభజన సమయానికి ఈ గీతాన్ని శాస్త్రీయ సంగీతం దేశ్ మల్హార్ కోసం స్వరపరిచారు. క్రమంగా పరేడ్ సాంగ్ గా ప్రాచుర్యం పొందింది.వందే మాతరం భారత స్వాతంత్ర్య పోరాటానికి హృదయస్పందనగా, ప్రజలను ఐక్యంగా ని సంస్కృతిక ఆత్మవిముక్తి అన్నారు .ఈ కార్యక్రమంలోశిలారం పర్వతాలు, సోమారపు లావణ్య, కోమల్ల మహేష్ తంగేడ రాజేశ్వరరావు,పోల్సాని సంపత్ రావు,నల్ల మనోహర్ రెడ్డి,కాసిపేట శివాజీ,మహేందర్ యాదవ్, పింజర్ల రాకేష్, వేల్పుల రమేష్, కారంగుల శ్రీనివాస్ చిలువేరు సంపత్,వొల్లే తిరుపతి, గాదాసి సతీష్,యూ. సాయికుమార్,బండి రాజశేఖర్,పాల్గొన్నారు.



## మొదటిరోజు నామినేషన్లు స్వీకరణ



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు క్లస్టర్ల వారిగా నామినేషన్ వేసిన వివరాలు ఇలా ఉన్నాయి.ఖమ్మంపల్లి క్లస్టర్ లో సర్పంచి అభ్యర్థులుగా ఇద్దరు నామినేషన్లు వేశారు. అలాగే ఇప్పలపల్లి ఒకరు సీతంపేట ఒకరు హరిపురం ఒకరు ఓడేడులో ముగ్గురు మొత్తం ఎనిమిది మంది సర్పంచులుగా నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే వార్డు సభ్యులుగా హరిపురం గ్రామానికి చెందిన వారు ఇద్దరు నామినేషన్ వేశారు. క్లస్టర్ల వద్ద హెల్ప్ డెస్క్ : పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయడానికి ఒక్కో క్లస్టర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేయడానికి అవసరమైన విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియామవళి తదితర వివరాలు తెలుసుకోవచ్చు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఫిర్యాదు చేయడానికి కలెక్టరేట్ లో 24 గంటల పాటు అందుబాటులో ఉండే ఎన్నికల సహాయక కేంద్రం ఏర్పాటు చేశారు.టోల్ ఫ్రీ నెంబర్ 18004253424 తోపాటు 91542 52936 సంప్రదించాలని అధికారులు రిటర్నింగ్ అధికారులు తెలిపారు.

## మొదలైన గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల సందడి

**ప్రజాపక్షం/ముత్తారం:** గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల నామినేషన్ లో సందడి గ్రామాల్లో మొదలైంది. నామినేషన్ల మొదటి రోజు గురువారం మంథని డివిజన్ లోని మంథని, రామగిరి,కమాన్ పూర్, ముత్తారం నాలుగు మండలాల్లోని సర్పంచ్, వార్డు స్థానాలకు ఈ క్రింది విధంగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. మంథని మండలంలో మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 37 నామినేషన్లు, వార్డు మెంబర్ల స్థానాలకు 13 నామినేషన్లు దాఖలు అయ్యాయి.కమాన్ పూర్ మండలంలో మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 16 నామినేషన్లు, వార్డు మెంబర్ల స్థానాలకు 11 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ముత్తారం మండలంలో మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 8 నామినేషన్లు, వార్డు మెంబర్ల స్థానాలకు 2 నామినేషన్లు దాఖలు అయ్యాయి. రామగిరి మండలంలో మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 10 నామినేషన్లు, వార్డు మెంబర్ల స్థానాలకు 4 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

## విద్యార్థులకు పండ్లు పంపిణీ

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జండా చౌరస్తా వద్ద గురువారం వివిధ పాఠశాలల విద్యార్థులకు గాయత్రీ సేవా సమితి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. స్వాతంత్ర ఉద్యమంలో జాతిని జాగృతం చేసిన జాతీయ గీతం వందేమాతరానికి పాడి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు పెద్దపల్లిలోని జండా చౌరస్తాలో స్కూల్స్, కళాశాలలకు చెందిన 300 మంది విద్యార్థులతో గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గాయత్రి సేవా సమితి ద్వారా పండ్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు కాసనగొట్టు వినయ్, సభ్యులు రావి కంటి రాజు, రవి, కాసనగొట్టు శ్రీనివాస్, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీలకు ఐపిఎస్ విద్యార్థులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిటెన్నిస్ పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఈనెల 15న పెద్దపల్లి జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టెన్నిస్ పోటీలలో పట్టణ కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల 20 మంది విద్యార్థులు 13,15,19 సంవత్సరాల బాల బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 28 తేదీ నుండి 30 వ తేదీ వరకు హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ,సతీష్,మమత,విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిద్దాం

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల:** గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో,అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహిద్దామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఎన్నికల నియమావళి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో గ్రామపంచాయితి ఎన్నికలు మూడు విడుతలలో జరిగే ఎన్నికలు పూర్తి స్థాయి పటిష్ట భద్రత ఏర్పాట్లతో ప్రశాంత వాతవరణంలో నిర్వహిద్దామని ,ఎన్నికల నిర్వహణలో ఇప్పటికే అనుభవం ఉన్న అధికారులు,సిబ్బంది నూతనంగా డిప్లాయ్ అయిన సిబ్బందికి మార్గదర్శనం చేస్తూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరించే వారిపట్ల కటినంగా వ్యవహరిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తూ అక్రమ మద్యం,నగదు, ఉచితాల పంపిణీపై నిఘా ఉంచుతూ,ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు, డైనమిక్ చెక్ పోస్ట్ లు పెట్టి తనిఖిలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల అనంతరం నిర్వహించే విజయోత్సవ ర్యాలీలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచి ,ప్రజా శాంతి భద్రతలకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

**సోషల్ మీడియాపై నిఘా మరింత కఠినతరం**

గ్రామపంచాయితి ఎన్నికల సందర్భంగా జిల్లాలో సోషల్ మీడియా పై నిఘా కటినతరం చేసి విద్వేషాలు రేచ్చగోట్టేల , ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు పోస్ట్ చేసిన,షేర్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ ఆదేశించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి , ఇన్స్పెక్టర్లు మొగిలి ,శ్రీనివాస్ , పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడీ కార్డుల పంపిణీ



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని న్యూ హరిజన వాడ అంగన్వాడీ(4) పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విశ్రాంత మండల విద్యాధికారి మ్యాన రాజయ్య రాధ దంపతులు గురువారం ఐడి కార్డ్స్ లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో దాత మ్యాన రాజయ్య,అంగన్వాడి టీచర్ మాధవి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కనక తారా ,బుగ్గారపు హరీష్,రొట్టె సరిత, మ్యాన సునీత, మ్యాన పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లును సందర్శించిన తహసిల్దార్

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదూరు గ్రామంలోని రాజరాజేశ్వర రైస్ మిల్ ను వరప్రసాద్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసి తూకం అయిన వరి ధాన్యం లారీలలో లోడ్ చేసుకొని రాజరాజేశ్వర రైస్ మిల్లు దిగుమతి చేసుకున్నట్లు తహసిల్దార్ తెలిపారు. దిగుమతి చేసుకున్న వరి ధాన్యం కు సంబంధించిన లారీలను ఆన్లైన్ ప్రోక్యుమెంట్ మేనేజ్మెంట్ సిస్టంలో త్వరగా క్లియర్ చేయాలని రైస్ మిల్ యజమానిని తహసిల్దార్ వరప్రసాద్ ఆదేశించారు.తహసిల్దార్ వెంట ఆర్ ఐ రమేష్ సిబ్బంది ఉన్నారు.

## మల్యాల మండలంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లో రెండవ విడుతలో జరగబోయే పంచాయితీ ఎన్నికల కోసం ఈ నెల 30 వ తేది నుండి సర్పంచ్, వార్డ్ మెంబర్ ల ఎన్నిక ల నామినేషన్లు స్వీకరించేందుకు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపిడివో స్వాతి గురువారం తెలిపారు. మండలం లోని మల్యాల తో పాటు,ముత్యంపేట, తక్కళ్ళ పెల్లి, తాటి పెల్లి, రామన్న పేట, రాంపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేశామన్నారు. మల్యాల పరిధిలో మల్యాల, ముత్యం పేట పరిధి లో ముత్యం పేట, గుడిపేట తాటి పెల్లి పరిధిలో తాటి పెల్లి, సర్వాపూర్, బల్వంతపూర్ తక్కళ్లపెల్లి పరిధి లో తక్కల్లపెల్లి, లంబాడి పెల్లి,మానాల,మ్యాడం పెల్లి, రామన్న పేట పరిధి లో రామన్న పేట,నూక పెల్లి, పోతారం, రాజారాం రాంపూర్ పరిధి లో రాంపూర్, ఒబులపూర్, గొర్రె గొండం, మద్దుట్ల, గొల్లపెల్లి పంచాయతీలకు సంబంధించిన నామపత్రాలను స్వీకరిస్తామని ఆమె పేర్కొన్నారు.

## మాజీ మంత్రి హరిష్ రావు సవాల్‌కు సమాధానం చెప్పాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి లేదా స్దానిక ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ సమాదానం చేప్పాలి కానీ స్దాయుని మించి మాజీ మంత్రి హరిష్ రావు పై పరుష పదజాలంతో తమ స్దాయుని మించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడి, హరిష్ రావు దిష్టి బోమ్మను దహనం చేయాడాన్ని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ ఖండించారు. గురువారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హరిష్ రావు ని దూషించి దిష్టబోమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులపై గోదావరిఖని 1 టౌన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండానికి 800 మెగావాట్ల ధర్మల్ విద్యుత్ ప్లాంట్ కు 10 వేల 880 కోట్ల రూపాయలతో క్యాబినెట్ లో అమాదం లభించడం విదితమేనని, ఎన్టీపీసీ 7 రూపాయలు ఒక యూనిట్ చోప్పున ప్లాంట్ నిర్మిసామంటే బయట



మాకు 5 రూపాయలకే దోరుకుతుందని ప్లాంట్ నిర్మాణానికి 6 ఎళ్ల సమయం పడుతుందని అసెంబ్లీ లో సిఎం రెవంత్ రెడ్డి మాట్లాడటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్ ,కల్వచర్ల కృష్ణ వేణీ ,బాదే అంజలి ,గాధం విజయ ,నాయకులు అచ్చె వేణు, మేతుకు దేవరాజ్, నూతి తిరుపతి ,బోడ్డుపల్లి శ్రీనివాస్ ,నారాయణ,దాసు, మారుతి ,బాలరాజు, పద్మ రామ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## దుబాయిలో రోడ్డు ప్రమాదంలో లక్ష్మీ పూర్ వాసి మృతి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ఉపాధి కోసం దుబాయి దేశానికి వెల్లిన ఓ వ్యక్తి అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు .గ్రామస్తులు ,కుటుంబీకులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామానికి చెందిన గడప గంగాధర్ (43)కు ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో ఉపాధి కోసం 18 నెలల కిందట ఆజాద్ వీసా మీద దుబాయ్ వెళ్లి అక్కడ ఓ కంపెనీలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. గురువారం అతడు విధులు ముగించుకొని అక్కడ రోడ్డు దాటుతుండగా విధి వంచించడంతో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో అక్కడికక్కడే చనిపోయినట్లు కుటుంబ సభ్యులకు సమా



చారం అందించారు . సమాచారం అందుకున్న మృతుడి కుటుంబీకులు బోరున విలపించారు. అతని మృతితో ఒక్కసారిగా గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మృతుడికి భార్య లక్ష్మి ,కూతురు ఆదాన్య,కుమారుడు మహేందర్ ఉన్నారు . గంగాధర్ మృతదేహాన్ని సకాలంలో స్వగ్రామానికి తీసుకురావడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.అందరితో కలుపుగోలుగా ఉండే గంగాధర్ మృతి చెందడంతో గ్రామస్తులు,మిత్ర బృందం కన్నీటి పర్యంతమవుతున్నారు. మృతుడి కుటుంబ సభ్యులు నిరుపేదలు కావడంతో ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆడపిల్లలను రక్షించాలి..చదివించాలి




**ప్రజాపక్షం/గొల్లపల్లి :** గొల్లపల్లి మండలంలో పరిధిలోని కస్తూర్బా, జిల్లా పరిషత్ పాఠశాల,మోడల్ స్కూల్ తో పాటు రాఘవపట్నం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు బాల్యవివాహాల నిరోధకం పై సిపిడివో వీరలక్ష్మి , సూపర్వైజర్ జానకి , జ్యోతి ఆధ్వర్యంలో "భేటీ బచావో బేటి పడావో" కార్యక్రమాలపై అవగహన కల్పించారు. గ్రామ సభ్యలకు, పాఠశాల విద్యార్థులకు తల్లులకు,కిశోర బాలికలకు బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాల పై బాల్య వివాహాలు చేసుకున్నట్లయితే ఎలాంటి శిక్షలు పడతాయో వారికి అవగాహన కల్పించారు.అబ్బాయిలకు అమ్మాయిలకు బాల్య వివాహాలు చేయొద్దని 18 సంవత్సరాలు దాటిన పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరవాత పిల్లలకు వివాహం చేయలని బాల్య వివాహాలు 18 సంవత్సరాల లోపు పెల్లి చేయడం చట్టరిత్యా నేరం అని బాల్య వివాహాలు చేసేవారికి లక్ష రూపాయలు జరిమానా రెండు లక్షల జరిమానా విధించబడుతుందని తెలిపారు.18 సంవత్సరాలు నిండని వారికి పెళ్లి చేస్తే అందరు శిక్ష అర్హులని అన్నారు.హెల్ప్ లైన్ నెంబర్ 1098, పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్100, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181, జాతీయ అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్ 112, అత్యవసర వైద్య హెల్ప్ లైన్ నెంబర్108, ఆపదలో ఉన్న అమ్మాయి హెల్ప్ లైన్ నెంబర్ 8712670783,సైబర్ నేరాలు హెల్ప్ లైన్ నెంబర్ 1930 దివ్యాంగుల హెల్ప్ లైన్ నెంబర్ 155326, వృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్ 14567 పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు జరగకుండా ఉండేందుకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత సిబ్బంది స్వప్న,గౌతమి,హేమశ్రీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, సూపర్వైజర్ జ్యోతి, సఖికౌన్సలర్ గౌతమి, చంద్రకల, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు, కిషోర్ బాలికల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## పొలంలో విరిగిపడ్డ విద్యుత్ స్తంభం



**ప్రజాపక్షం/ముస్తాబాద్:** ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలో వ్యవసాయ పొలంలో అకస్మాత్తుగా విద్యుత్ సరఫరాలో ఉండగా విద్యుస్తంభం విరిగిపడింది సమయానికి అక్కడ రైతు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది అవును గ్రామానికి చెందిన షబాదిన్ వ్యవసాయ పొలంలో ఉన్న విద్యుస్తంభం శిధిల వ్యవస్థలో ఉందని లైన్మెన్ కు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోకుండా నూతన స్తంభం మరమ్మత్తులు చేపట్టకుండా నిర్లక్ష్యం వహించాడు రైతు శబద్దీన్ ఆవేదన చెందారు. పై విద్యుత్ అధికారులు చర్యలు తీసుకొని విద్యుత్ స్తంభం మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తాం

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** సర్పంచ్ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు తగ్గించి కాంగ్రెస్ పార్టీ బీసీలకు నమ్మకద్రోహం చేసిందని, గత బీఆర్ఎస్ పార్టీ 2019 ఎన్నికలలో కంటే ఈ ఎన్నికలలో కాంగ్రెస్ బీసీలను రాజకీయంగా ఊచకోతకోయాలని చూస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయకుండా ఎలక్షన్లకు పోవడాన్ని బీసీలను మోసం చేయడమేనని అన్నారు. బీసీలకు న్యాయం చేస్తున్నామని పాలాభిషేకాలు చేపించుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయానికి బీసీలను నిండా ముంచాలని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ఇదే విధంగా మోసపూరితంగా పోతే బీసీలు రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తూ, పెద్దఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోడె శ్రీనివాస్, ఈర్ల విజయేందర్,బాలయ్య, మహేష్, కనకయ్య పాల్గొన్నారు.

## టిఆర్ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్‌గా వికుర్తి హనుమాన్లు గౌడ్ ఎన్నిక

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి ఆర్ టి ఎఫ్) రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఎన్నికలలో జెడ్ పి హెచ్ఎస్ నిమ్మపల్లి పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న వికుర్తి హనుమాన్లు గౌడ్ ను టిఆర్టిఎఫ్ స్టేట్ కౌన్సిలర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన హనుమాన్లు గౌడ్ మాట్లాడారు. ఎన్నికకు సహకరించిన జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. వృత్తి నిబద్ధతతో వ్యవహరిస్తూ సంఘ ఆదేశాలకు కట్టుబడి ఉంటానన్నారు. పిఆర్సి గడువు పూర్తయి రెండు సంవత్సరములు గడిచినను పిఆర్సి నివేదిక తెప్పించుకొని అమలు పరచకపోవడం సరైన పద్ధతి కాదని వెంటనే పిఆర్సి నివేదికను తెప్పించుకుని 60 శాతం ఫిట్మెంట్తో అమలు చేయాలని డిమాండ్ చేసినారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రావలసిన డిఏలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, కోనరావుపేట మండల అధ్యక్షులు, గాజేంగి విష్ణు, టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల శాఖ ఉపాధ్యక్షులు చర్లపల్లి స్వాతి, ఎనుగందుల మానస తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రత

**ప్రజాపక్షం/ముత్తారం :** గ్రామ పంచాయతీ ఎన్నికలు గోదావరిఖని సబ్ డివిజన్ లో ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని ఏసీపీ మడత రమేష్ తెలిపారు.గురువారం ముత్తారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ఏసీపీ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించి, కేడి, డీసి, సస్పెక్ట్ షీట్ లు పరిశీలించారు.వారి ప్రస్తుత చర్యల గురించి ఎస్సై రవికుమార్ ని అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ వెర్టికల్స్, ఎఫ్ ఐఆర్ ఇండెక్స్ మొదలైన రికార్డ్స్ తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ విషయంలో మండలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై కి తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవాలని సూచించారు. నిరంతరం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ స్టేషన్ అధికారులకు సూచించారు.ఈ తనిఖీల్లో మంథని సీఐ రాజు గౌడ్, ముత్తారం ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్ తో పాటు సిబ్బంది ఉన్నారు.

# కుల సంఘాల భవనాలు అధికార శక్తికేంద్రాలు కావాలి

సిద్ధి రమేష్ యాదవ్



**ప్రజాపక్షం/చెన్నూర్ :** బిసి కుల సంఘాల భవనాలు కేవలం శుభకార్యాలకు పరిమితం కాకుండా రాజకీయ చైతన్యానికి, అధికార సాధనకు వేదికలుగా మారాలని సామాజిక విశ్లేషకులు సిద్ధి రమేష్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ కుల సంఘాల భవనాల వినియోగం, భవిష్యత్ కార్యాచరణపై పలు సూచనలు చేశారు. ప్రస్తుతం కుల సంఘాల భవనాలు పెళ్లిళ్లు, విందులు, రాజకీయ పార్టీల సభలకు అద్దెకిచ్చే వాణిజ్య కేంద్రాలుగా మారాయన్నారు. సమాజ ప్రగతి, వర్గ హక్కుల కోసం నిర్మించిన ఈ భవనాలు లక్ష్యం మరిచి వ్యాపార కేంద్రాలుగా మారడం వల్ల బిసి వర్గాలకు ఎలాంటి రాజకీయ, సామాజిక లబ్ధి చేకూరడం లేదన్నారు. రాజకీయ పార్టీల కార్యాలయాల్లో వ్యూహాలు, నాయకత్వ తయారీ జరుగుతుందనీ, మన భవనాలు కూడా అలాగే మారాలని ఆకాంక్షించారు. రాబోయే కాలంలో ఇవి ప్రజా పోరాటాలకు, విధాన రూపకల్పనకు వేదికలు కావాలని సూచించారు. ప్రతి కుల సంఘం భవనంలో నాయకత్వ శిక్షణ, చట్టాలపై అవగాహన, నిరుద్యోగులకు దిశానిర్దేశం, ఎన్నికల వ్యూహరచన జరగాలన్నారు. కుల వృత్తులను ఆధునిక సాంకేతికతతో జోడించి సమిష్టి పారిశ్రామిక కేంద్రాలుగా మారుస్తేనే ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని తెలిపారు. భవనాల్లో నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్ హబ్బు, పోటీ పరీక్షల శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని కోరారు. అప్పుడే అవి నిజమైన సామాజిక న్యాయాలయాలుగా మారుతాయని పేర్కొన్నారు. అలంకరణలకు కాకుండా అధికార నిర్ణయాలకు, మేధావితనానికి ఈ భవనాలు కేంద్రం కావాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## అయ్యప్ప ఆలయానికి నీటి శుద్ధి యంత్రం వితరణ



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయానికి కాశీపేట వాస్తవ్యులు గొర్లపల్లి వరలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె కుమారుడు, కాగజ్ నగర్ మండల వ్యవసాయ అధికారి గొర్లపల్లి రామకృష్ణ నీటి శుద్ధి యంత్రాన్ని వితరణ చేశారు. భక్తుల సౌకర్యార్థం రూ.29 వేల విలువైన యంత్రాన్ని గురువారం ఆలయానికి అందజేశారు. రామకృష్ణ సేవాభావాన్ని కమిటీ సభ్యులు అభినందిస్తూ, వారి కుటుంబంపై స్వామివారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ముధోల్ :** మండల కేంద్రమైన ముధోల్ లోని కొత్త బస్టాండ్ వద్ద ప్రజానాయకుడు,మాజీ శాసనసభ్యులు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ భోస్లే నారాయణ రావు పటేల్ 68వ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ రావుల గంగారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు పంచుకొని జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నియోజకవర్గ ప్రజల కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకే పాటు పడుతున్నారన్నారు.రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు.ప్రజల ఆశీర్వాదాలతో భోస్లే నారాయణరావు పటేల్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళ జీవించాలని కోరారు.అనంతరం భోస్లే గోపాల రావు కంటి ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్‌నాథ్, ఆత్మ డైరెక్టర్ కిషన్ పతంగే, సద్దాం,సోషల్ మీడియా కన్వీనర్ నజీమ్ హైమద్,సేవాదళ్ ముధోల్ మండల అధ్యక్షుడు అనిల్,నాయకులు రావుల శ్రీనివాస్,కిషన్ పటేల్,భుజంగ్ రావు,పల్లె నాగేష్,దిగంబర్,సందూరి యాదవ్, శంకర్, మహేష్ ,పోషట్టి,సురేష్,సాయ రెడ్డి,సురేందర్ తోపాటున్నారు.

# బిసి రిజర్వేషన్ల ప్రదాత విపి సింగ్



**ప్రజాపక్షం/మంచిర్యాల :** దేశంలో మెజార్టీ వర్గమైన బిసిలకు రిజర్వేషన్ల హక్కును కల్పించిన మహనీయుడు దివంగత ప్రధాని విశ్వనాథ ప్రతాప్ సింగ్ అని పలువురు బిసి సంఘాల నాయకులు కొనియాడారు. గురువారం మంచిర్యాల బిసి భవన్‌లో బిసి ఐక్య వేదిక ఆధ్వర్యంలో విపి సింగ్ 17వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1990లో మండల్ కమిషన్ను అమలు చేసి బిసిలకు 27 శాతం రిజర్వేషన్లను అందించారని గుర్తు చేశారు. అగ్రవర్ణానికి చెందినవారైనప్పటికీ బిసిలకు అండగా నిలిచారన్నారు. రిజర్వేషన్లను అడ్డుకోవడానికి అప్పటి బిజెపి నాయకులు మండల్కు పోటీగా కమండల్ ఉద్యమాన్ని నడిపి విపి సింగ్ పదవి కోల్పోయేలా చేశారని విమర్శించారు. పదవి పోయినా బిసిల సంక్షేమానికి కట్టుబడిన త్యాగజీవి అని పేర్కొన్నారు. సమాన హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, నాయకులు కామిల్ల జయరావు, శ్రీరామోజు కొండయ్య, నీరటి రాజన్న, కైలాసం, చలమల్ల అంజయ్య, చిట్టవేన రాజు, తాడూరి పోషన్న, పెద్దపల్లి కోటిలింగం, బుస్సా యాదగిరి, శ్రీనివాస్, మూర్తి, రవూఫ్, ముద్రగడ రమేష్, మోర చరణ్ కుమార్ పాల్గొన్నారు.

# పాడుబడ్డ భవనాల్లో చోరీలు



**ప్రజాపక్షం/చెన్నూరు :** పాడుబడ్డ కట్టడాలనే లక్ష్యంగా చేసుకొని గుర్తు తెలియని వ్యక్తులు విలువైన సామాగ్రిని దొంగిలిస్తున్నారు. పాతసామాగ్రికి మార్కెట్లో భారీ డిమాండ్ ఉండడంతో కొందరు ముఠాగా ఏర్పడి రాత్రి వేళల్లో జైహింద్ క్లబ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్సి బాలికల వసతి గృహాల్లోని సామాగ్రిని మాయం చేశారు. ఇటీవలే పోలీస్ స్టేషన్, ఫారెస్ట్ కార్యాలయం ఎదుట ఉన్న ఓ పాత ఇంటి తలుపులు పగులగొట్టి లోపల భద్రపరిచిన సామాగ్రిని ఎత్తుకెళ్లినట్లు ఇంటి యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్, ఫారెస్ట్ కార్యాలయం, బస్టాండు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ఎదుటే ఈ చోరీలు జరుగుతున్నా అధికారులు గుర్తించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంలోని పలువురు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా ఈ సామాగ్రిని కొనుగోలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి దొంగల ముఠాను పట్టుకోవాలని, అక్రమంగా కొనుగోలు చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పెండింగ్ డిఎలు విడుదల చేయాలి.. పిఆర్‌సి ప్రకటించాలి

కొయ్యడ సాయికుమార్

**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :** పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేసి పిఆర్సిని ప్రకటించాలని టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కొయ్యడ సాయికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిఏ బకాయిలు లేకుండా ఎప్పటికప్పుడు విడుదల చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ కోసం ప్రతి నెలా రూ.700 కోట్లు విడుదల చేస్తామన్న హామీని నెరవేర్చాలని కోరారు. ఇన్ సర్వీస్ సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలల పర్యవేక్షణకు ఇప్పటికే ఎంఇఒలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు ఉండగా, కొత్తగా తనిఖీ బృందాలను నియమించడం సరికాదన్నారు. దీనివల్ల ఉపాధ్యాయులు బోధనేతర పనుల్లో నిమగ్నమై విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పనిదినాల్లో శిక్షణ తరగతులు, ఆన్లైన్ నివేదికల పేరిట సమయం వృథా అవుతోందని పేర్కొన్నారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి నల్గొండ అనిల్ కుమార్ మాట్లాడుతూ గురుకుల, ఆశ్రమ, కెజిబివి, ఎస్ఎస్ఎ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని కోరారు. సమ్మె కాలం నాటి వేతనాలు చెల్లించాలని, అందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేసి ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కిషోర్, కోశాధికారి మల్లన్న గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ కేంద్రాల పరిశీలన

**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను మంచిర్యాల ఆర్‌డిఒ శ్రీనివాస్ పరిశీలించారు. గురువారం పొన్కల్ తదితర గ్రామాల్లోని కేంద్రాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజా మనోహర్ రెడ్డి, ఎంపిడిఒ ఉమర్ షరీఫ్, ఇఒ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హాజీపూర్ :** ఎన్నికల సమయంలో యువత ఉద్దేశపూర్వకంగా గొడవలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని డిసిపి ఎగ్గడి భాస్కర్ హెచ్చరించారు. గురువారం హాజీపూర్ మండలంలో ఏర్పాటు చేసిన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్ఐ స్వరూప్ రాజ్కు ఆదేశించారు. జిల్లాలో మొదటి విడతగా 28 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ప్రతి కేంద్రంలో పూర్తి భద్రతా చర్యలు అమలు చేస్తున్నామని తెలిపారు. నామినేషన్ వేసేందుకు అభ్యర్థితో పాటు మరొకరిని మాత్రమే అనుమతిస్తామని స్పష్టం చేశారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికలు నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరగడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రూరల్ సిఐ ఆకుల అశోక్, తహసీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే, ఎంపిడిఒ సాయి వెంకట్ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాహన టెండర్లకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి ఏరియాలో ప్రాజెక్ట్ ఎఫెక్టెడ్ పర్సన్స్ (పిఏపి), ప్రాజెక్ట్ డిస్ప్లేస్డ్ పర్సన్స్ (పిడిపి), సింగరేణి మాజీ ఉద్యోగుల ఆధారితుల నుంచి అద్దె ప్రాతిపదికన వాహన టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఏరియాలోని కెకె ఓసి కోసం మూడేళ్ల కాలపరిమితితో 4డబ్ల్యుడి నాన్ ఏసి 1 టన్ వాహనం, జిఎం కార్యాలయ అవసరాల కోసం ఐదేళ్ల కాలపరిమితితో 2డబ్ల్యుడి ఏసి జీపును ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గలవారు మందమర్రి డివైఎస్ఇ (ఇ అండ్ ఎం) పర్చేస్ విభాగంలో రూ.500 ప్లస్ జిఎస్టి చెల్లించి దరఖాస్తులు పొందవచ్చని సూచించారు. దరఖాస్తులకు డిసెంబర్ 2 చివరి తేదీ అని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆర్‌కె 5 గనిలో సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** ఆర్‌కె 5 గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం (ఎఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీసైదా కోరారు. బుధవారం శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నాయకులు గనిని సందర్శించి మేనేజర్ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంప్ ఆపరేటర్, లైన్మెన్, ఎస్డిఎల్ ఆపరేటర్, కోల్ కట్టర్లకు సంబంధించిన రెస్ట్ హాళ్ల మరమ్మతులతో పాటు పైకప్పులు మార్చాలని సూచించారు. త్రాగునీరు, నాణ్యమైన హ్యాండ్ గ్లౌజులు, చలి కోట్లు ఇవ్వాలని, కోల్ కట్టర్లకు ఇన్సెంటివ్ వచ్చేలా చూడాలని తెలిపారు. యాక్టింగ్ వారికి ఎస్డిఎల్ ఆపరేటర్ పదోన్నతి కల్పించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి గని మేనేజర్ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి గునిగంటి నర్సింగ రావు, మేడగోని మల్లేశం, కొట్టె శ్రీకాంత్, భోగ మధునయ్య, గోదారి మురళి, కుక్క శ్రీనివాస్, మహేందర్, నాగుల రాజయ్య, సంపత్, మురళి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వరి కొయ్యలు కాల్చవద్దు



**ప్రజాపక్షం/హాజీపూర్ :** వరి పంట కోత అనంతరం పొలాల్లో అవశేషాలను కాల్చడం పర్యావరణానికి, నేల సారానికి హానికరమని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ అన్నారు. గురువారం హాజీపూర్ మండలం గుడిపేట్ రైతు వేదికలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భూసార మినీ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపడితే పోషక లోపాలను సరిచేసుకోవచ్చని తెలిపారు. భూమిలో సేంద్రీయ కార్బనం కనీసం 1.9 శాతం ఉండాలని, ప్రస్తుతం 0.5 నుంచి 0.9 శాతం మాత్రమే ఉందని పేర్కొన్నారు. దీన్ని పెంచడానికి పశువుల ఎరువు, పచ్చిరొట్ట, వానపాముల ఎరువులను ఎక్కువగా వినియోగించాలని సూచించారు. పచ్చిరొట్ట, జీవ ఎరువుల వినియోగం పెరిగితే రసాయన ఎరువుల అవసరం తగ్గుతుందని చెప్పారు. పొలం కాల్చడం వల్ల మిత్ర పురుగులు నశించి దిగుబడులు తగ్గుతాయని రైతులకు అవగాహన కల్పించారు. ఆదిలాబాద్ భూసార శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి రజిత విస్తరణ అధికారులకు కిట్లు అందించి శిక్షణ ఇచ్చారు. మంచిర్యాల డివిజన్ ఎడిఎ మామిడి కృష్ణ, ఎఒలు కృష్ణ, ఫర్వీన్, రజిత, ఎఇఒ ప్రసన్న పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల పరిశీలకులు అయేషా మస్రత్ ఖానం

**ప్రజాపక్షం/లక్ష్మణచందా :** గురువారం లక్ష్మణ చందా మండలంలోని వడ్యాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలోని పంచాయితీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఎన్నికల పరిశీలకులు,జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించారని పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించారని పంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకురాఉ ఆయేషా మస్రత్ ఖానం అధికారులను ఆదేశించారు.నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా పరిశీలకులు,కలెక్టర్ ఇక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు.పరిశీలకు మాట్లాడుతూ,హెల్ప్,డెస్క్ లో సిబ్బంది అందుబాటులో ఉంటూ,అభ్యర్థులక సమాచారం ఇవ్వడంలో సహాయపడాలన్నారు.నామినేషన్ల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా,ప్రశాంతంగా పూర్తి చేయాలని వివరించారు.కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి అన్ని రకముల ఫారములను తగినన్ని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నమోదు చేయాలన్నారు.రోజువారీగా నామినేషన్లకు సంబంధించి వివరాలన్నింటినీ తమకు అందజేయాలని వివరించారు.ప్రతిరోజు దాఖలు అయిన నామినేషన్ల పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని తెలి



పారు.నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు సిబ్బం దిని ఆదేశించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కిషోర్ కుమార్,డిపిఓ శ్రీనివాస్,తహసిల్దార్ సరిత,ఎంపీడీవో రాధా రాథోడ్,ఎన్నికల అధికారులు,సిబ్బంది,ఇతర అధికారులు, పాల్గొన్నారు.

## బిసిల రిజర్వేషన్లు 42 శాతం అని చెప్పి..

# 17 శాతానికి కుదించడం దారుణం

## బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రామనాథ్ ధ్వజం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం,తీరా అధికారంలోకి వచ్చాక దొడ్డిదారిన జీవో నెంబర్ 46ను తీసుకొచ్చి బీసీలకు తీరని అన్యాయం చేస్తోందని బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రామనాథ్ మండిపడ్డారు.నిర్మల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.కామారెడ్డి,డిక్లరేషన్ పేరుతో బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి,ఇప్పుడు ఆ హామీని తుంగలో తొక్కి బీసీలను రాజకీయంగా అణగదొక్క ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.జీవో 46తో బీసీలకు తీరని నష్టం బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని రామనాథ్ విమర్శించారు.ఎన్నికలకు ముందు 42 శాతం రిజర్వేషన్ అని చెప్పి,ఇప్పుడు రహస్యంగా జీవో నెంబర్ 46ను తెరపైకి తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనివల్ల రిజర్వేషన్లు 22 శాతానికి,అమలులో కేవలం 17 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీల నోట్లో మట్టి కొట్టి,వారిని వ్యక్తం చేశారు.బీసీల నోట్లో మట్టి కొట్టి వారిని మోసం చేస్తూ మరోసారి ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ చూస్తోందని దుయ్యబట్టారు.బీసీల మీద ఆ పార్టీకి ఉన్న ప్రేమ ఏపాటిదో ఈ చర్యతో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు.రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరగవని,కేవలం ఇండిపెండెంట్‌గా జరుగుతాయని గుర్తుచేశారు.అలాంటప్పుడు పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అవకాశం కల్పిస్తామని చెప్పడం ప్రజలను పక్కదారి పట్టించడమేనని స్పష్టం చేశారు.గుర్తులే లేని ఎన్నికల్లో పార్టీ ఇచ్చే రిజర్వేషన్ ఏంటని,దీనికి ఎన్నికల్లో పార్టీ ఇచ్చే రిజర్వేషన్ ఏంటని,దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తక్షణమే ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు



కల్పించి ఎన్నికలు నిర్వహించాలని,లేనిపక్షంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి నర్సారెడ్డి,జిల్లా కోశాధికారి అల్లం భాస్కర్,పట్టణ అధ్యక్షుడు ఆకుల కార్తీక్,ప్రధాన కార్యదర్శి కొండాజీ శ్రావణ్,ఉపాధ్యక్షుడు వడ్నాల రాజు,నాయకులు ప్రసాద్,సాత్విక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్‌ను పరామర్శించిన విరాహత్ అలీ



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఆంధ్రజ్యోతి నిర్మల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) నిర్మల్ జిలా అధ్యక్షుడు రవీందర్ మోకాలి చిప్ప శస్త్రచికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రిలో చేరారు.ఈ విషయం తెలుసుకున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.విరాహత్ అలీ,గురువారం సాయంత్రం ఆసుపత్రిని సందర్శించి రవీందర్ ను పరామర్శించారు.రవీందర్ ఆరోగ్య పరిస్థితి,శస్త్రచికిత్స వివరాల గురించి ఆసుపత్రి వైద్యులను,సిబ్బందిని విరాహత్ అలీ అడిగి తెలుసుకున్నారు.నిర్మల్ జిల్లాలో సీనియర్ జర్నలిస్టుగా,టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడిగా రవీందర్ పాత్ర,జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా విరాహత్ అలీ కొనియాడారు.ఆపరేషన అనంతర చికిత్స,తదుపరి రికవరీకి ఎలాంటి అవసరమున్నా,ఆర్థిక సహాయం లేదా ఇతర ఆసుపత్రి సంబంధిత అవసరాలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని రవీందర్‌కు సూచించారు.

# విద్యారంగాన్ని పట్టించుకోని ప్రభుత్వాలు

## పి.డి.ఎస్.యు నిర్మల్ జిల్లా మహాసభలో వక్తల పిలుపు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) నిర్మల్ జిల్లా మహాసభను ఈరోజు జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహించారు.ముందుగా గాంధీ పార్క్ నుండి మున్సిపల్ ఆఫీస్, జిల్లా కోర్టు మీదుగా టీఎన్జీవో భవన్ వరకు,400 వందల మంది విద్యార్థులతో ర్యాలీ ప్రదర్శన చేపట్టారు.ముందుగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు వాగ్మేరే మహేందర్ పిడిఎస్‌యు బిగిపిడికిలి జెండాను ఆవిష్కరించారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు మహేందర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా హాజరైన పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ మాట్లాడుతూ..అధికారంలో ఉన్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు.అవసరం లేని వాటి గురించి దుబారాగా ఖర్చు చేస్తున్న ప్రభుత్వాలు, సమాజానికి ఆయువు లాంటి చదువు విసయంలో నిర్లక్ష్యం తీవ్ర స్థాయిలో ఉందని అన్నారు.విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాల్సింది. సినిమా హీరోలను కాదని సమాజం




కోసం వాళ్ళ ప్రాణాలను అర్పించిన విరులు భగత్ సింగ్,జార్జ్‌రెడ్డి,చంద్రశేఖర్ ఆజాద్,లాంటి వాళ్ళను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థులంతా ఐక్యంగా ఉండి పోరాడితేనే తమ సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు.అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రమయ్య మాట్లాడుతూ పోరాట మార్గమే సరైన మార్గమని అన్నారు.విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షుడు పవార్ కిరణ్ పిడిఎస్‌యు జిల్లా నాయకులు దుర్గ ఆధ్విత్,సిద్ధార్థ్,రాజు,దత్తహరి తదితరులు పాల్గొన్నారు.

## బడి బయటి పిల్లల సర్వే



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలో గురువారం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, అండ్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ సమగ్ర తెలంగాణ డైరెక్టర్ ఈ నవీన్ నికోలస్ 6 నుండి 14 సంవత్సరాలు, 15 నుండి 19 సంవత్సరాల బాలబాలికలను గుర్తించి ఆయా పాఠశాలలు, కళాశాలలో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సర్వే నవంబర్ 20 నుండి ప్రారంభమై వచ్చే నెల డిసెంబర్ 31 వరకు కొనసాగుతుందని బడి ఈడు పిల్లలను గుర్తించి దగ్గరలోని పాఠశాలలో నమోదు చేయాలని సూచించారు.

## మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ జన్మదిన వేడుకలను ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ ఆసుపత్రిలోని పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి రామచంద్ర రావు,సుధీర్‌రెడ్డి సాయి ప్రసాద్,మహమ్మద్ షఫీ ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

### ప్రమాదంలో ఆరు లక్షల ఆస్తి నష్టం

**ప్రజాపక్షం/ముధోల్ :** మండల కేంద్రమైన ముధోల్ లోని మజీద్ చౌక్ సమీపంలో గడ్డమొల్ల రమేష్ అనే వ్యక్తి ఇల్లు ప్రమాదవశాత్తు ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది ఇంటో ఉన్న కిరాణా షాప్ కు సంబంధించిన సామాగ్రి రెండు లక్షలు,బీరువాలో ఉన్ననగదు, బంగారు నగలు నాలుగు లక్షలు మొత్తం ఆరు లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించింది,షార్ట్ సర్క్యూట్ వల్ల వ్యాపించిన మంటలను గమనించిన చుట్టు పక్కల వాళ్లు వెంటనే స్పందించి వ్యాపించకుండా ప్రయత్నం చేయడంతో మంటలు అదుపులోకి వచ్చాయి.ఇంట్లో ఉన్న సిలిండర్‌కు మంటలు వ్యాపించకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.విషయం తెలుసుకున్న ముధోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్ ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు.ప్రమాదంలో భారీగా ఆర్థిక నష్టం వాటిల్లడంతో ప్రజాప్రతినిధులుఅధికారులు ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు.

## ఆయేషా మస్రత్ ఖాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన్ల కలెక్టర్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి జిల్లాకు పరిశీలకులుగా నియమించబడి,జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయేషా మస్రత్ ఖాన్ ను,జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం ఉదయం అటవీ శాఖ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.కలెక్టర్,అబ్జర్వర్ పూల మొక్కను అందించారు.అనంతరం ఎన్నికలకు సంబంధించి పలు అంశాలపై ఇరువురు చర్చించారు. పరిశీలకులను కలిసిన వారిలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.గ్రా పంచాయతీ ఎన్నికలకు సంబంధించి జిల్లాకు వ్యయ పరిశీలకులుగా(ఎక్స్పండ్ టీచర్ అబ్జర్వర్) నియమించబడ్డ సయ్యద్ సలావుద్దీన్,గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఇరువురు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై చర్చించారు.

## మొదటి రోజే భారీగా నామినేషన్ ప్రక్రియ

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో మొదటి రోజున భారీగా నామినేషన్ ప్రక్రియ మొదలైంది.ఆయా మండలాల్లో ఎన్నికల అధికారులు నామినేషన్ సంబంధించిన పత్రాలు అందజేసి ఏ విధంగా నామినేషన్ సంబంధించిన పత్రాలు అందజేసి ఏ విధంగా నామినేషన్ వేయాలో తెలియజేశారు.నామినేషన్ వేసే ఎన్నిక కేంద్రాల్లో నామినేషన్ వేసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు ఏర్పాటు చేశారు నాలుగు మండలాలకు గాను ఖానాపూర్ మండలంలో 25 గ్రామ పంచాయతీలకు 192 వార్డ్ లకు గాను 16 సర్పంచ్,7 వార్డ్ మెంబర్స్ నామినేషన్ వేశారు.పెంబి మండలంలో 24 గ్రామ పంచాయితీలకు 152 వార్డులకు గాను 8 సర్పంచ్,వార్డ్ మెంబర్లు జీరో.కడెం మండలంలో 29 గ్రామ పంచాయతీ లకు 252 వార్డులకు గాను 22 సర్పంచ్ 9 వార్డ్ మెంబర్ నామినేషన్ వేశారు.దస్తురాబాద్ మండలంలో 13 గ్రామపంచాయతీలకు 102 వార్డు లకు గాను 6 సర్పంచ్ 3 సభ్యులు నామినేషన్ వేయడం జరిగిందని,ఆయా మండలాల ఎన్నికల అధికారి తెలిపారు.నాలుగు మండలాలకు కలిపి మొ త్తంగా 52 సర్పంచ్ 19 వార్డు సభ్యుల నామినేషన్లు వచ్చాయి.నామినేషన్ కేంద్రాలో పోలీసు వారు ప్రతిష్ట భద్రత కల్పించారు.

## నిజాంసాగర్‌లో బయోసైన్స్ కాంప్లెక్స్ సమావేశం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ బయోసైన్స్ కాంప్లెక్స్ సమావేశంను మండల విద్యాశాఖ అధికారి తిరుపతిరెడ్డి, సైన్స్ ల్యాబ్, మిడ్ లైన్ టెస్టు ఎక్సిమిషన్ పేపర్స్ తప్పకుండా ప్రెజర్ చేయాలని ఎంఈఓ సూచించారు. పాఠశాలలో క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వాలన్నారు.ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, ఆర్‌పీ మహేష్, ఆర్‌పీ గంగాధర్, ఎస్ టీయుటీఎస్ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పంపరి ప్రవీణ్‌కుమార్, టీఆర్‌టీఎఫ్ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, బయోసైన్స్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలపై జిల్లా వ్యాప్తంగా పటిష్ఠ బందోబస్తు

### అక్రమ రవాణాకు చెక్..
### 12 చెక్ పోస్టుల ఏర్పాటు ..
### నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు'' ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ హెచ్చరిక..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా,నిష్పక్షపాతంగా సాగేందుకు నిర్మల్ జిల్లా పోలీసులు విస్తృత భద్రతా చర్యలను చేపట్టారు. ఎన్నికల సమయంలో అసాంఘిక కార్యక్రలాపాలు, అక్రమ రవాణా,మద్యం సరఫరా,డబ్బుల పంపిణీ, ఇతర ఎన్నికల నిబంధనలకు విరుద్ధమైన చర్యలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్టు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు.ఇందులోఓ భాగంగా జిల్లా సరిహద్దుల్లో మొత్తం 8 ఇంటర్‌స్టేట్ చెక్ పోస్టులు,4 ఇంటర్‌డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులతో కలిపి మొత్తంగా 12 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్టు ఎస్పీ పేర్కొన్నారు.

### పొరుగు రాష్ట్రాలు,జిల్లాల సరిహద్దుల్లో నిఘా..

ఎన్నికల అక్రమాలను అరికట్టే లక్ష్యంతో సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 12 చెక్ పోస్టుల వివరాలను ఎస్పీ వెల్లడించారు.ఇంటర్‌స్టేట్ చెక్ పోస్టులలో సారంగాపూర్ రామ్‌సింగ్ తాండా,కుబీర్ మండలంలో సిర్పెల్లిహెచ్, సేవాలాల్ తాండా,డోడర్న తాండా చెక్ పోస్టులు, కుంటాలదౌనెల్లీ తాండా చెక్‌పోస్ట్,తానూరులో బెల్‌తరోడ,జవులబి చెక్ పోస్టులు,బాసరాలో బిద్రెల్లి చెక్ పోస్ట్‌లు ఉన్నాయి.అదేవిధంగా ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టుల పరిధిలో బాసరగోదావరి బ్రిడ్జి,ఖానాపూర్‌బాదనకుర్తి,కడెంపాండవపూర్,సోన్‌గంజాల్ టోల్ ప్లాజా చెక్ పోస్టుల వద్ద నిఘా పటిష్ఠం చేశామని తెలిపారు.

### 24 గంటల తనిఖీలు..
### ప్రత్యేక బృందాల మోహరింపు..

ఎన్నికల నేపథ్యంలో ఈ చెక్ పోస్టుల వద్ద అదనపు పోలీసు సిబ్బందిని నియమించినట్టు ఎస్పీ తెలిపారు. వీరు 24 గంటలు,షిఫ్ట్‌ల వారీగా వాహనాలు, వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ ఉంటారు.ముఖ్యంగా అక్రమంగా తరలించే నగదు,మద్యం,ఆయుధాలు ఇతర




ప్రలోభకర వస్తువులను అడ్డుకునేందుకు ప్రత్యేక బృందాలు మోహరించామని ఆమె పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అనుచిత చర్యలకు తావివ్వకుండా పర్యవేక్షణను బలోపేతం చేసినట్టు,అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక పర్యటనలు,రాత్రి గస్తీలను కూడా పెంచినట్టు ఎస్పీ వివరించారు.ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని,ఏవైనా అనుమానాస్పద కదలికలు కనిసించిన వెంటనే సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## బిసిలకు కాంగ్రెస్ మాయమాటలు చెప్పింది

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మాయమాటలు చెప్పి కాంగ్రెస్ ప్రజలను, రైతులను మోసం చేసిందని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పేర్కొన్నారు. కాంగ్రెస్ తాము ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, బీసీలకు 42 శాతం అని చెప్పి కేవలం 17 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఇచ్చిందన్నారు. కట్టు కథలు చెప్పిన కాంగ్రెస్‌ను స్థానిక ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. అనంతరం అచ్చంపేట గ్రామానికి చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు హన్మంత్‌షిండే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి స్వాగతించారు. ఆయన వెంట నాయకులు దుర్గారెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## జుక్కల్ నియోజకవర్గంలో నేడు డిసిసి చైర్మెన్ పర్యటన

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పదవీ భాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్ట మొదటిసారిగా డీసీసీ చైర్మెన్ ఏలే మల్లికార్జున్ జుక్కల్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా భారీ ఎత్తున బైక్‌ర్యాలీ నిర్వహించాలని కాంగ్రెస్ శ్రేణులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 10.30 గం.లకు నర్సింగ్‌రావుపల్లి చౌరస్తా నుండి పిట్లం సాయిగార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించబడుతుందని, 11 గం.లకు సాయి గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో భారీ ఎత్తున సన్మాన సభ, బోనాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## ఎసిబికి చిక్కిన అవినీతి అధికారం

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** మున్సిపల్ కమీషనర్ రాజు లంచం తీసుకుంటూ ఉండగా యోగేశ్వర్ కాలనీలోని అతని అద్దె ఇంటిలో గురువారం పక్కా సమాచారం మేరకు రైడ్ చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు పూర్తి వివరాలు తెలువాల్సి ఉంది.

## నాగమడుగు, నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్సీ కవిత

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ఎమ్మెల్సీ కవిత గురువారం జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్ ప్రాజెక్టును గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో పెద్ద దిక్కుగా నిజాంసాగర్ ప్రాజెక్టు ఉన్నప్పటికి ఈ ప్రాంతంలో సాగునీరు అందక, తాగునీరు రాక ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేవలం వర్షాలపైనే ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారన్నారు. నూతనంగా నిర్మాణం చేపట్టిన నాగమడుగు లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు పథకం అస్థవ్యస్థంగా తయారైందన్నారు. తెలంగాణ జాగృతి బాటలో భాగంగా నిజాంసాగర్ ప్రాజెక్టు, నాగమడుగు ఎత్తిపోతల పథకాన్ని సందర్శించినట్లు చెప్పారు. అంతకుముందు ఆమె ప్రాజెక్టును సందర్శించి ఇంజనీర్ మీర్ నవాబ్‌అలీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగమడుగుపై ప్రభుత్వానికి స్పష్టమైన డీపీఆర్ లేదని ఆరోపించారు. దీని



వలన 3 గ్రామాలు ముంపుకు గురయ్యే ఆస్కారం ఉందని పేర్కొన్నారు. అవసరమగు 200ల ఎకరాల భూమి సేకరించకుండానే ఈ ప్రాజెక్టును నిర్మించేందుకు పూనుకోవడం హస్యాస్పదం అన్నారు. ఈ ప్రాజెక్టు వలన భూమి కోల్పోతున్న రైతులు తమకు చెల్లించిన నష్టపరిహారం సరిపోదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు 50 లక్షల పరిహారం చెల్లించాలని వారు కవితతో పేర్కొన్నారు. కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

## ఎస్‌జిఎఫ్‌ఐ జాతీయస్థాయి పోటీలకు తైక్వాండో అకాడమీ క్రీడాకారులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** నగరంలోని క్యూరియస్ తైక్వాండో అకాడమికి చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎస్‌జిఎఫ్‌ఐ జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారని అకాడమీ వ్యవస్థాపకులు జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి వినోద్‌నాయక్, హెడ్ కోచ్, జిల్లా తైక్వాండో కోశాధికారి వినోద్‌లు వెల్లడించారు. ఈ నెల 4 నుండి 6 వరకు నల్గొండగలో జరిగిన యు17 రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో నునావత్ వర్షిణి బాలికల విభాగంలో 5559 కేజీల బరువు విభాగంలో స్వర్ణ పతకం, హార్ట్ పాండ్రే బాలుర విభాగంలో 4548 కేజీలలో స్వర్ణ పతకం సాధించి ప్రావీణ్యం చాటారని తెలిపారు. తమ ప్రతిభతో దేశస్థాయిలో మెరుస్తూ తల్లిదండ్రులకు ,జిల్లా, రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకరావలని ఆకాంక్షించారు.

# మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని రూ.నెం. 30 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్(ఎంసిఎంసి) ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి గురువారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులోని సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో మీడియా సర్టిఫికేషన అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా



చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

## సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన జర్నలిస్టులు

**ప్రజాపక్షం/బోధన్:** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల సందడి మొదలైంది. మొదటి రోజు ఎన్నికల నామినేషన్లలో భాగంగా గురువారం గ్రామ అభివృద్ధికి మేము సైతం అంటూ జర్నలిస్టులు సర్పంచ్ పదవికి నామినేషన్లు వేశారు. కోటగిరి మండల గ్రామ సర్పంచ్ పదవికి జర్నలిస్ట్ తేళ్ల రవి కుమార్ నామినేషన్ వేయగా, కోటగిరి మండలం హెగ్డోల్లి గ్రామ సర్పంచ్ పదవికి మరో జర్నలిస్ట్ కనకమెడల శ్రీనివాస రావు నామినేషన్ వేశారు. వారి నామినేషన్ల పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.

## బోధన్ డివిజన్‌లో మొదటి రోజె 140 నామినేషన్లు

**ప్రజాపక్షం/బోధన్:** గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మొదటి రోజు బోధన్ డివిజన్ పరిధిలో సర్పంచ్‌ల పదవికి 140 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. బోధన్ డివిజన్ పరిధిలో బోధన్ మండలంలో 26గ్రామ పంచాయతీలకు గాను 17గ్రామ పంచాయతీలలో అభ్యర్థులు సర్పంచ్ పదవులకు నామినేషన్లు వేశారు. సాలూర మండలంలో 12గ్రామ పంచాయతీలకు గాను 17మంది అభ్యర్థులు నామినేషన్ వేసినట్లు అధికారులు తెలిపారు. రుద్రూర్ మండలంలో 11గ్రామ పంచాయతీలకు గాను పది మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. కోటగిరి మండలంలో 16గ్రామ పంచాయతీలకు గాను 13మంది అభ్యర్థులు వారి నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారులకు సమర్పించారు. పోతంగల్ మండలంలో 20గ్రామ పంచాయతీలు ఉండగా 14మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు. రెంజల్ మండలంలో 17గ్రామ పంచాయతీలకు గాను 12మంది అభ్యర్థులు సర్పంచ్ పదవులకు నామినేషన్ వేశారు. ఎడపల్లి మండలంలో 17గ్రామ పంచాయతీలకు గాను 9మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, నవీపేట్ మండలంలో 32గ్రామ పంచాయతీలకు గాను 17మంది అభ్యర్థులు వారి నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారులకు సమర్పించారు.

## మారుతినగర్‌లో హెల్త్ క్యాంప్

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ప్రజా ఆరోగ్యమే ముఖ్యంఅ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా కాలనీలలో గల అపార్టుమెంట్లలో హెల్త్‌క్యాంపులను ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఇందులోభాగంగా గురువారం మారుతి నగర్‌లోనిఅర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, చంద్రశేఖర్ కాలనీ ఆధ్వర్యంలో మారుతి నగర్ సబ్ సెంటర్ ఏఎన్ఎం ప్రేమలత, సావిత్రిలు ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహించారు. బిపి, షుగర్ తదితర పరీక్షలను చేసి వారికి ఆయా టెస్టులో అనుగుణంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మారుతినగర్ సబ్ సెంటర్ ఆశా కా ర్యకర్తలు, నరసింహ అపార్టుమెంటు వాసులు పాల్గొన్నారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చంద్రశేఖర్ కాలనీ మారుతినగర్ సబ్ సెంటర్ ఆధ్వర్యంలో పలు అపార్టుమెంట్లలో హెల్త్‌క్యాంపులు నిర్వహించారు.

## టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి : శ్రీనివాస్

**ప్రజాపక్షం/బాల్కొండ :** విద్యాహక్కు చట్టం అమలులోకి రాక ముందే సర్వీస్‌లోని ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డీటీఎఫ్ జిల్లా అ ధ్యక్షులు ఎం.బాలయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశా రు. మండల సభ్యత్వ నమోదులో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలను పర్యటిస్తున్న సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ ఎస్‌సిటిఈ ఆగస్టు 2010 లో విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని స్పష్టంగా పేర్కొన్నందున 2010 ఆగస్టు కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) తప్పనిసరి చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలు కోసం ప్రభుత్వాలు చర్యలు తీసుకోవటం సరైంది కాదని తక్షణమే రాబోయే శీతాకాల సమావేశాలలో పార్లమెంట్‌లో టెట్ మినహాయింపు కల్పిస్తూ చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు.. పోలీసుల బాధ్యత

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** గ్రామ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు, ప్రమాణాలకు అనుగుణంగా, శాంతి భద్రత పరిరక్షణకు పోలీసులు కట్టుబడి ఇది తమ బాధ్యత అని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయం నుండి సెట్ కాన్ఫరెన్సు ద్వారా పోలీసు అధికారులకు పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వోలతో సెట్ కాన్ఫరెన్సులో ఎన్నికల భద్రత, శాంతి భద్రతా చర్యలు, పర్యవేక్షణకు సంబంధించిన సూచనలు, సలహాలు వివరించారు.సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు, ఇతరుల భావోద్వేగాలను దెబ్బతీసే విధమైన చర్యలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ప్పుడు తమ పై అధికారులకు తెలియజేయాలన్నారు.

## సైన్స్‌ఫెయిర్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన ముప్కాల్ విద్యార్థులు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** బోధన్‌లో ఈనెల 23, 24, 25 లలో నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో ముప్కాల్ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపిక కావటం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగారాం తెలిపారు. సైన్స్‌ఫెయిర్‌లో ఇన్నోవేటిక్ మల్టీ పర్పస్, అగ్రికల్చర్ బ్యాగ్స్, ఎగ్జిక్యూటివ్‌కు రెండవ స్థానం పొంది ఇన్‌స్పెక్టర్ ప్రాజెక్టులో మొబైల్ హెల్త్ క్లినిక్ డిసస్టర్ రిలీఫ్ అనే ఎగ్జిబిట్ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. గైడ్ టీచర్స్‌గా మల్లేష్, నవీన్, మధు వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ,గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని కూనూరు గ్రామానికి చెందిన చాగంటి రుద్రయ్య (57) మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ రామారావు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కూనూరు గ్రామానికి చెందిన రుద్రయ్య తనకు ఉన్న భూమిలో వ్యవసాయం చేసుకుంటూ ఉండేవాడని బుధవారం అతను మద్యం సేవించి ఇంటికి రావడం తో భార్య మందలించడంతో క్షణికావేశంలో ఇంట్లో ఉన్న గుర్తు పురుగుల మందుతాగగా అతని కుటుంబ సభ్యులు వెంటనే వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. మృతుని కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకునిధర్యాప్తుచేయడంజరుగుతుం దన్నారు.

## 4వ తేదీన క్రిస్మస్ వేడుకలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పట్టణంలో డిసెంబర్ నెలలో 4వ తేదీన జనగామ పట్టణ క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేయాలని రెవరెండ్ జి నర్సింగరావు పాస్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా రెవరెండ్ డా. పాల్ ఇమానుయేల్ క్రైస్ట్ టెంపుల్ విజయవాడ వారు స్వస్థత వరములు, ఇంటర్నేషనల్ సువార్తికులు వస్తున్నారన్నారు. కావున పట్టణ ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వేడుకల కార్యదర్శి పాస్టర్ ఎం జేమ్స్ డేవిడ్, ట్రెజరర్ ఏఎస్‌పాదం, ప్రాన్సిస్, బాబురావు, సామ్సన్, శైలేష్, రాజశేఖర్, జేమ్స్, తదితరులు పాల్గొన్నారు.

## చిరుతపులి పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రం శివారులో చిరుతపులి సంచరిస్తున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో మండలకేంద్రానికి చేందిన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ హెచ్ కోమి మండలప్రజలను ఉద్దేశించి ఒకప్రకటన విడుదల చేశారు .ఈసంధర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ వేలేరు మండలకేంద్రంశివారులో చిరుతపులి సంచరిస్తునట్టు వివిధసామాజిక మాధ్యమాలలో వస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు ఎవ్వరికైనా చిరుతపులి కానీ చిరుతపులి ఆనవాల్లు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం సమాచారం అందించాలని కోరారు.

## శామీర్‌పేట గ్రామ మాజీ సర్పంచ్‌కి ఘన నివాళులు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మండలంలోని శామీర్‌పేట గ్రామ మాజీ సర్పంచ బనుక బాలరాజు యాదవ్ దశదిన కర్మలో గ్రామ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి బాలరాజు గ్రామానికి చేసేన సేవలను కొనియాయారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింగరావు, గ్రామ పెద్దలు బిక్షపతి, జంపన్న, సంపత్, చందు, రాజు, సిద్దిరాజ్, బాలరాజు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి** :కాంగ్రెస్ పార్టీ నుండి అధికమంది సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పార్టీ శ్రేణులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భూపాలపల్లి, చిట్యాల, మండలాల్లోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులతో జరిగిన సమావేశం లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే నాయకులకు పలు సూచనలు చేశారు. అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించుకోవాలని, వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విరిజర్వేషన్లు వచ్చిన గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కడైనా ఆర్థికంగా బలహీనంగా ఉంటే, ఆ గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు ఆ అభ్యర్థి విజయానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, రాష్ట అధికార ప్రతినిధి గజ్జర్ల అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీ కృష్ణ, మండల అధ్యక్షులు కోటగిరి సతీష్, చిట్యాల మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెల్లో స్థానిక ఎన్నికల సందడి

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**పంచాయతీ ఎన్నికల నగారా మోగడంతో పల్లె గ్రామాల్లో రాజకీయ సందడి వేడెక్కింది. పార్టీ రహితంగా పంచాయతీ ఎన్నికలు జరుగనున్నప్పటికి అధికార,విపక్ష పార్టీలు తమ పార్టీ అభ్యర్థులను రంగంలో దింపి గెలుపుకోసం ప్రయత్నాలు ము మ్మరం చేశాయి. దీంతో గ్రామాల్లో రాజకీయ వాతావరణం ఒక్కసారి వేడెక్కింది. అధిష్ఠానం సూచించిన ఒకే అభ్యర్థి మాత్రమే పోటీలో ఉండాలని అధికార పార్టీ నుండి జిల్లా,మండల నేతలకు సంకేతాలు గెలుపు గుర్రాల అభ్యర్థులు వేట కొనసాగుతున్నాయి. కొన్ని గ్రామాలలో అధికార కాంగ్రెస్ పార్టీలో పోటీ పడే అభ్యర్థులు ఎక్కువగా ఉండటంతో తమకు అనుకూలంగా మార్చుకునేందుకు పలువురు కాంగ్రెస్ శ్రేణులు హైదరాబాద్ మకాం మార్చి జిల్లా ఇంచార్జి, మంత్రుల ఆశీస్సులు పొందేందుకు తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. బిఆర్ఎస్ పార్టీలో పోటీలో ఉండే అభ్యర్థులు అంతంత మాత్రానికే పరిమితం కావడంతో గట్టి అభ్యర్థిని రంగం లోకి దింపి సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రశాంతంగా పల్లెల్లో రాజకీయ హడావుడి ఆసక్తికరంగా మారింది.

## పలు కార్యక్రమాలకు హాజరైన యువ నాయకులు

### కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలో జరిగిన పలు కార్యక్రమాలకు కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి హాజరయ్యారు. శ్రీనిధి గార్డెన్స్‌లో జరిగిన విలేకరి మంచాల సంతోష్ కుమార్ కూతురి శారీ ఫంక్షన్‌కు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం బచ్చన్నపేట మాజీ సర్పంచ్ నల్లగోని బాలకిషన్ తమ్ముని దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొనడంతోపాటు పెదరాంచర్ల గ్రామంలో దయాకర్‌రెడ్డి మామ దశదిన కర్మలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి మెజార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి హరిబాబు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ మసూద్, జంగిటి విద్యానాథ్, భాస్కర్, మహిపాల్‌రెడ్డి, రమేష్, శ్రీనివాస్, ఆగయ్య, నరేష్, కర్రె నరేష్, కిష్టయ్య, యాదగిరి, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలలో తొలిరోజు 35 నామినేషన్‌ల దాఖలు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** గ్రామ పంచాయితి ఎన్నికల నేపథ్యంలో రఘునాథపల్లి మండలంలో గురువారం నామినేషన్ ప్రక్రియకు ఏడు క్లస్టర్ల వారీగా అధికారులు ఏర్పాటుచేయగా తొలి రోజు 35 సర్పంచ్ నామినేషన్లు దాఖలు కాగా, 8 వార్డు మెంబర్లకు నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలియజేశారు. అందులో క్లస్టర్ల వారీగా సర్పంచ్ నామినేషన్ల దాఖలు ఇలా ఉన్నాయి. అశ్వరావుపల్లి క్లస్టర్‌లో వెల్ది నుండి 1, యాపలగడ్డ తండ నుండి 4, కుసుంబాయి తండా నుండి 1, ఖిలాషాపూర్ క్లస్టర్లో మంగల్‌బండ తండా నుండి 1, మేకల గట్టు క్లస్టర్లో మేకల గట్టు నుండి 3, రామరాయిని బంగ్లా నుండి 3, గిద్ద బండ తండా నుండి 1, మాదారం క్లస్టర్‌లో పతే షాపూర్ నుండి 1, ఇబ్రహీంపురం నుండి 3, రఘునాథపల్లి క్లస్టర్‌లో రఘునాథపల్లి నుండి 1, కుర్చపల్లి నుండి 3, కోమల్ల నుండి 1, గోవర్ధనగిరి నుండి 1, నిడిగొండ క్లస్టర్‌లో బానాజీపేట నుండి 2, కంచనపల్లి క్లస్టర్లో కంచనపల్లి నుండి 2, శివాజీనగర్ నుండి 1, గబ్బెట నుండి 2, కోడూరు నుండి 2, కన్నయ్యపల్లి నుండి 2 నామినేషను దాఖలు కాగా, 8వ వార్డు మెంబర్‌ల నామినేషన్‌లు దాఖలు అయినట్లు అధికారులు తెలిపారు.

## సిపిఐతోనే గ్రామాల అభివృద్ధి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** సిపిఐ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు, మండల కార్యదర్శి కావటి యాదగిరి అన్నారు. గురువారం మండలంలోని శ్రీమన్నారాయణపురం గ్రామంలో సిపిఐ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇటుకల హనుమాజీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి యాదగిరి హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయితి ఎన్నికలలోసిపిఐ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను, వార్డు మెంబర్లను గెలిపించాలని మండల ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. అంతకుముందు కంచనపల్లి గ్రామంలో 10 కుటుంబాలు సిపిఐ పార్టీలో చేరగా వారిని సిపిఐ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు రేణబాబు, బిక్షపతి, యాదగిరి, గౌరయ్య, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిసిసి అధ్యక్షుడిని కలిసిన భద్రకాళి ధర్మకర్తలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**హన్మకొండ జిల్లా డిసిసి అధ్యక్షుడిగా ఎన్నికైన ఇనుగాల వెంకట్రాంరెడ్డిని భద్రకాళి ఆలయ ధర్మకర్తలు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ కుమార్ రెడ్డి, వీరన్న, పూర్ణచందర్, మయూరి రాము, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులలో సైన్స్ ఆసక్తిని పెంపొందించడానికే ఇన్నోవేషన్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**విద్యార్థులలో సైన్స్ పై ఆసక్తిని పెంపొందించడంతో పాటు నాణ్యమైన విజ్ఞాన విద్యను అందించేందుకు ప్రథం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టెమ్ ఎడ్యుకేషన్ ఫర్ ఇన్నివేషన్ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం విద్యా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ చాంబర్ లో ప్రథం ఫౌండేషన్ బృందంతో కలిసి, జిల్లాలోని పాఠశాలల్లో సైన్స్ బలోపేతానికి చేపట్టనున్న కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ అంశాలపై అవగాహన పెంచేలా ఆన్లైన్ వీడియోలు, టీచర్లకు ప్రత్యేక గైడెన్స్, స్టెమ్ ఆధారిత బోధన విధానాలు అమలు చేయనున్నట్లు ఆయన వివరించారు. ప్రథం ఫౌండేషన్ ద్వారా అందించే స్టెమ్ ప్రోగ్రామ్‌ను జిల్లాలోని ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఫౌండేషన్ అందించే బోధన సామగ్రి (మెటీరియల్) అన్ని పాఠశాలలకు చేరే విధంగా జిల్లా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.రాజేందర్, జిల్లా సైన్స్ అధికారి బి.స్వామి, ఏఎమ్ఓ విజయపాల్ రెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్ రాజగోపాల్, సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల రిసోర్స్ పర్సన్స్, ప్రథం ఫౌండేషన్ బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్‌పిని కలిసిన గౌడ సంఘం నాయకులు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్‌పిగా సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ ఇటీవలే బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా నాయకులు కొండపాక సాంబయ్య గౌడ్, ముంజల రవీందర్ గౌడ్, పానుగంటి శ్రీనివాస్ గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, బుర్ర లక్ష్మణ్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.